రసమయి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట రూరల్, జనవరి 17: మండలంలోని అనంతారం, దాచారం గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. అనంతరం ఇరు గ్రామాల్లో ప్రజలను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేటలో నిలిచిపోయిన స్టేడియం నిర్మాణ పనులు

మోడల్ స్టేడియానికి మోక్షమెప్పుడో..?

- నత్తనడకన పనులు
- నాలుగు నెలలుగా నిలిచిపోయిన నిర్మాణం

ఎల్లారెడ్డిపేట, జనవరి 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ మంజూరు చేసిన నిధులతో చేపట్టిన ఆధునిక స్టేడియం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో స్టేడియం పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని మండల వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2024లో అన్ని రకాల వసతులతో కూడిన స్టేడియం కోసం అప్పటి ఎంపీ సంతోష్‌కుమార్ రూ.1 కోటి మంజూరు చేయగా అదే సంవత్సరం పనులు చేపట్టారు. గ్యాలరీ పనులు పూర్తయినప్పటికీ పైకప్పు, లైటింగ్, ప్రహరీ పనులు పూర్తి కావాల్సి ఉండగా ఐదు నెలలుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా పనులను నడిపిస్తున్నట్లు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఈఈ సురేందర్‌రెడ్డిని వివరణ కోరగా తాను ఇటీవలే విధుల్లో చేరానని దానిపై వివరాలు తీసుకుంటానని తెలిపారు.

మానవత్వం చాటుకున్న సీనియర్ సిటిజన్లు

భూమయ్యను వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్న సీనియర్ సిటిజన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 17 (నమస్తే తెలంగాణ) : అనాథ వృద్ధుడిని వృద్ధాశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు సీనియర్ సిటిజన్లు. వివరాల్లోకి వెళ్తే, సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన నేత కుటుంబం ఎక్కల్ దేవి భూమయ్య (60) 30 ఏళ్ల క్రితం సిరిసిల్లకు వలస వచ్చింది. పట్టణంలో తొలుత సాంచాలు నడిపిన భూమయ్య అద్దె ఇంట్లో ఉంటూ భార్య లలిత, కూతురును పోషించుకుంటూ వచ్చాడు. కూతురు లక్ష్మీ పదేండ్ల వయసులో ఉన్నపుడు అనారోగ్యంతో చనిపోయింది. 18 సంవత్సరాల క్రితం భార్య లలిత క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. తోబట్టువులు అతన్ని పోషించడానికి నిరాకరించారు. దీంతో ఒంటరిగా ఉంటున్న భూమయ్య స్థానిక బీవైనగర్‌లోని హనుమాన్ ఆలయం వద్ద భిక్షాటన చేస్తూ అక్కడే ఉంటున్నాడు. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను చూసిన ఇరుగుపొరుగు వారు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చేపూరి బుచ్చయ్య, జనపాల శంకరయ్యకు సమాచారమిచ్చారు. స్పందించిన వారు వెంటనే ఆలయం వద్దకు చేరుకుని భూమయ్యకు వైద్యులతో చికిత్స చేయించారు. అనంతరం తంగళ్లపల్లి మండలంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తీసుకెళ్లి చేర్పించారు. వారి వెంట సిటిజన్ ప్రతినిధులు కోడం నారాయణ, గజ్జెల్లి రామచంద్రం, మాదిరెడ్డి అంజనా దేవీ, తమకం రామానుజమ్మ ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ వడ్లకొండ అంజయ్య, S/o నర్సయ్య, R/o. వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC & ACC బిల్డింగ్ గల ఇల్లు H.No. 9-1-75, 9-1-76 & 9-1-77, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 217.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు: 1805, చెక్కపల్లి రోడ్డు, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 17-01-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ తాటకర్ల యశ్వంత్, S/o దుర్గయ్య, R/o. చంద్రగిరి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన రేకుల ఇల్లు H.No. 3-83, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 173.08 చ.గజాలు, చంద్రగిరి H/o, తెట్టకుంటా రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 17-01-2025 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

రవీందర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, జనవరి 17: వేములవాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం పరామర్శించారు. పట్టణానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కలకుంట్ల రవీందర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, మార్కండేయ నగర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ అలువాల విఠల్ సతీమణి లక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే సాయినగర్‌లోని కొట్టె సుధాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కౌన్సిలర్లు గోలి మహేశ్, నిమ్మశెట్టి విజయ్, నాయకులు వెంగల శ్రీకాంత్‌గౌడ్, వాసల శ్రీనివాస్, ప్రేమ్‌చారి ఉన్నారు.

బందంకుంట చెరువులో చేపలు మృతి

బోయినపల్లి, జనవరి 17: అనంతపల్లి బందంకుంట చెరువులో చేపలు మృతి చెందాయి. ప్రభుత్వం అందించిన చేపలను అనంతపల్లి మత్స్య కార్మికులు స్థానిక చెరువులో వేసి పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామస్తులు, మత్స్య కార్మికులు చెరువు వద్దకు వెళ్లగా చేపలు చనిపోయి ఉన్నాయి. చేపలు ఎలా చనిపోయానేది మత్స్య కార్మికులకు అంతు చిక్కడం లేదు. ఎవరో చెరువులో విషం కలిపి ఉంటారని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చేపలు ఎలా చేపలు చనిపోయాయో ఇంకా నిర్ధారణ కాలేదు. ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల వరకు చేపలు చనిపోయాయని మత్స్య కార్మికులు తెలిపారు.

'సర్వే పకడ్బందీగా నిర్వహించాలి'

ఇల్లంతకుంట రూరల్, జనవరి 17: తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26వ తేది నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గురింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలంలోని అనంతారం, జంగంరెడ్డిపల్లి,ఇల్లంతకుంట గ్రామాల్లో సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి రజిత, ఎంపీడీవో శశికళ, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్, జనవరి 17: సాగుకు యోగ్యమయ్యే వ్యవసాయ భూములను గుర్తించాలని వాటికే రైతు భరోసా ఇచ్చేలా సర్వే ఉండాలని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలోని సింగారం, బండలింగంపల్లి ముస్తాబాద్‌లోని మద్దికుంటలో వ్యవసాయ భూములను తనిఖీ చేశారు. ఇక్కడ ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి అష్జల్ బేగం, ఉద్యానవన అధికారి లత, తహసీల్దార్లు రామచంద్రం, సురేశ్ తదితరులున్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి

వేములవాడ, జనవరి 17: రాజకీయాలకతీతంగా వేములవాడ నియోజకవర్గానికి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీ 10వ వార్డులో గత ప్రభుత్వం మంజూరు చేసిన 26 లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేశ్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్లు సిరిగిరి రామచందర్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేశ్, మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, నాయకులు కూరగాయల కొమురయ్య, బత్తుల దేవరాజు, సూగూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసులపై జాప్యం వద్దు

ఎల్లారెడ్డిపేటలో ఠాణాను పరిశీలిస్తున్న అఖిల్ మహాజన్

ఎల్లారెడ్డిపేట, జనవరి 17: ఠాణాలో నమోదైన కేసులపై జాప్యం చేయవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులకు సూచించారు. శుక్రవారం ఠాణాను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. బాధితుల పట్ల తక్షణం స్పందించాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కు త్వరితగతిన స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా తరచూ గ్రామాల్లో పోలీసులు పర్యటించాలన్నారు. పోలీసుల గురించి, వారి పనితీరుపై పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలుపాలని సూచించారు. ఇక్కడ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రమాకాంత్, తదితరులున్నారు.

డబుల్ రోడ్డు నిర్మించాలి

కొత్తపల్లి నుంచి పాదయాత్రగా తరలివస్తున్న నేతలు, గ్రామస్తులు

గంభీరావుపేట, జనవరి 17: మండలంలోని కొత్తపల్లి-రాజాపేట గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మించాలని కోరుతూ శుక్రవారం అఖిల పక్ష నేతలు, గ్రామస్తులు పాదయాత్ర చేపట్టారు. కొత్తపల్లి నుంచి పాదయాత్రగా తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర నాయకుడు గొటే గణేశ్, నేతలు అల్లె సత్యం, అన్వేష్, దినేశ్, పరశురాములుగౌడ్, శ్రావణ్‌యాదవ్, రాజు, మహేశ్, రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తెప్పెల పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహిస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెప్పెల పోటీల్లో విజేతగా నిలిచిన యువకుడికి బహుమతి అందిస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్, మాజీ ఎమ్మెల్యే పాపారావు

వేములవాడ రూరల్, జనవరి 17 : తెప్పెల పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహించేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం వేములవాడ మండలం రుద్రవరం గ్రామ శివారులోని మిడ్‌మానేరు బ్యాక్ వాటర్‌లో తెప్పెల పోటీలను ప్రభుత్వం, మదిరాజ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ అఖిల్ మహాజన్, మాజీ ఎమ్మెల్యే పాపారావు అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన ప్రాంతంలో మూడు సంవత్సరాలుగా తెప్పల పోటీలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో తెప్పెల పోటీలను జిల్లాస్థాయిలో నిర్వహిస్తామన్నారు. తెప్పెల పోటీల్లో ఎనిమిది గ్రామాల నుంచి ఎనిమిది జట్లు పాల్గొనగా ఒక్కో జుట్టులో ముగ్గురు పాల్గొన్నారన్నారు. దాదాపు నాలుగు గంటలపాటు తెప్ప పోటీలు జరగగా విజేతలుగా మొదటి బహుమతి తునికి రఘు, రెండో బహుమతి కూన కుమార్, మూడో బహుమతి పంగు వంశీ గెలుపొందారు. ఇక్కడ మత్సకార సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

మిడ్‌మానేరు బ్యాక్‌వాటర్‌లో తెప్పల పోటీలో పాల్గొన్న యువకులు

మహాసభలను జయప్రదం చేయాలి

కలెక్టరేట్, జనవరి 17: సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగనున్నాయని 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం బీవైనగర్ అమృత్ లాల్ శుక్లా భవన్‌లో జిల్లా కేంద్రంలోని సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆయన సీపీఎం జిల్లా నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, అన్నల్‌దాస్ గణేశ్, శ్రీరాముల రమేశ్‌చంద్ర తదితరులున్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌ను పల్లె దవాఖానలోకి మార్చాలి

ఇల్లంతకుంట, జనవరి 17 : మండల కేంద్రంలోని 3 పడకల హాస్పిటల్‌ను గ్రామంలోని పల్లె దవాఖానలోకి మార్చాలని శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ దవాఖానను 50 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేశారన్నారు. వాటికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నందున దవాఖానను కూల్చి వేస్తారని సిబ్బందికి తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ఉన్న హాస్పిటల్ పెద్దలింగాపూర్ గ్రామానికి మార్చబడిందన్నారు. నూతన దవాఖాన నిర్మాణం పూర్తయ్యే వరకు పల్లె దవాఖానలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు.

పరామర్శ

కోనరావుపేట, జనవరి 17: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేత కోల గోపాల్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ గ్రామాధ్యక్షుడు జవ్వాజి మల్లయ్య గౌడ్, నేతలు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్, జనవరి 17: వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొమ్ముల రాజవ్వ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సామ లచ్చిరెడ్డి, శంకర్, ఎల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, రవీందర్, రాజు, నర్సయ్య, రణధీర్, నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి తదితరులున్నారు.

అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్, జనవరి 17: జిల్లా దవాఖానలో శుక్రవారం 'ఔషధి' అవగాహన సదస్సు కార్యక్రమం సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దవాఖాకు వచ్చే రోగులకు అందించే ఔషధాల్లో లోపాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ డీసీహెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, ప్రొఫెసర్లు నాగార్జున చక్రవర్తి, ఆర్ఎంవో కాశీనాథ్, తదితరులున్నారు.

గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

చందుర్తి, జనవరి 17: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ, పలు గ్రామాల్లో ఆర్ఎంపీ డాక్టర్ల క్లినిక్ లపై దాడులు నిర్వహించి సీజ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గుర్తింపు శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలుపెట్టిందని మండిపడ్డారు.

ఏఎన్ఎంలకు శిక్షణ

సిరిసిల్ల టౌన్, జనవరి 17: జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో శుక్రవారం జిల్లాలోని పీహెచ్‌సీల ఏఎన్ఎంలకు గర్భధారణ నిర్వహణ, నియమాలపై శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత మాట్లాడుతూ, గర్భిణీల రక్తహీనత, అధిక రక్తపోటు, మూర్ఛరోగం, కామెర్లు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు గర్భిణీల ఆరోగ్య వివరాలను పర్యవేక్షించాలని సూచించారు. మాతా శిశు మరణాలను తగ్గించాలని తెలిపారు. ఇక్కడ డాక్టర్ అంజలీనా, డాక్టర్ అఖిల, డాక్టర్ సౌజన్య, తదితరులున్నారు.

మహనీయుల బాటలో నడవాలి

చందుర్తి, జనవరి 17 : మహనీయుల ఆశయాల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బుద్ధ విగ్రహాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చదువు ప్రాముఖ్యతకు పూలే కృషిని వర్ణించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ తిరుపతి, వైస్ చైర్మన్ మల్లేశం, తదితరులున్నారు.

నేటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

వేములవాడ టౌన్, జనవరి 17 : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో నేటి నుంచి ఐదు రోజుల పాటు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకూను ఆలయ ప్రాంగణంలోని ఓపెన్ స్లాబ్ పైన వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. 72 సంవత్సరాలుగా ఈ క్షేత్రంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఇక్కడ అనాదిగా వస్తున్న ఆచారం.

కోతుల దాడిలో కూలిన ఇల్లు

ముస్తాబాద్, జనవరి 17 : ఇంటిని కోతుల మంద చేరి ధ్వంసం చేశాయని మండలంలోని చీకోడ్ గ్రామ బాధితుడు గోటి గాళ్ల రాజయ్య తెలిపాడు. కోతుల దాడిలో ఇల్లు పూర్తిగా కూలిపోయిందని ఆయన రోధించాడు. ఈ విషయాన్ని స్థానికులు తహసీల్దార్ సురేశ్ దృష్టికి తీసుకుపోగా గ్రామ కార్యదర్శికి తెలుపాలన్నారు. ఈమేరకు కార్యదర్శి ఇల్లును పరిశీలించారన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

'వెయ్యి గొంతులు-లక్ష డప్పులు' విజయవంతం చేయాలి

ముస్తాబాద్, జనవరి 17 : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ అమలుకు 'వెయ్యి గొంతులు-లక్ష డప్పు లు' మహాప్రదర్శనకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలునిచ్చారు. మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మా దిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు, ఆవునూరి ప్రభాకర్ మాదిగ హాజరై మాట్లాడారు. అనంతరం జరిగిన ముస్తాబాద్ మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా చుంచు మల్లయ్య మాదిగ, కో కన్వీనర్లుగా గుండెల దేవరాములు మాదిగ, చుంచు బాబు మాదిగ, కొమ్మట వెంకటయ్య మాదిగ, పెద్దిగారి శ్రీనివాస్ మాదిగ, పల్లె కనుకయ్య మాదిగ, మిట్టపెల్లి దుర్గయ్య మాదిగ, మూడపెల్లి రాజు మాదిగ, మాడూరి కిషన్ మాదిగ,కొమ్మెట రాజు మాదిగ, కొమ్మెట బాలపోచయ్య మాదిగ,కొల్లూరి శంకర్ మాదిగను ఎన్నుకున్నామని తెలిపారు. నిర్మాణ కమిటీల్లో భాగంగా ఈ నెల 22న నూతన మండల కమిటీ ఎన్నుకోవడంపై తీర్మానించారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేశ్ మాదిగ, మండల నాయకులు అశోక్ మాదిగ, సింగారపు రవి మాదిగ, దేవయ్య మాదిగ, సంతోష్ మాదిగ పాల్గొన్నారు.

సెస్‌కు రూ.1.12 కోట్ల బకాయి చెల్లింపు

సెస్ ఏఈ సిద్ధార్థకు కోటి 12 లక్షల చెక్కును అందజేస్తున్న సీనియర్ అకౌంటెంట్ దివ్య

వేములవాడ, జనవరి 17: వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం సెస్ విద్యుత్ సంస్థ రూ.4 కోట్ల 15లక్షల విద్యుత్ బకాయి పడింది. ఇందులో భాగంగా శుక్రవారం మొదటి విడుతగా రూ.కోటీ 12 లక్షల బకాయిలను వేములవాడ సెస్ ఏఈ సిద్ధార్థకు చెక్కును అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ అన్వేశ్ శుక్రవారం తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి ఉన్నటువంటి మొత్తం విద్యుత్ బకాయిలను ఇప్పటివరకు చెల్లించామన్నారు. మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలోనే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ మున్సిపల్ కార్యాలయం సీనియర్ అకౌంటెంట్ దివ్య ఉన్నారు.

ఇసుక రవాణాను పకడ్బందీగా పర్యవేక్షించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జనవరి 17 : జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరిగేలా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇసుక రవాణాపై అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో మానేరు నదిపై మొత్తం ఆరు ఇసుక రీచ్‌లకు అవకాశం ఉందన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద రెండు రీచ్‌లు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద ఒకటి, సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద ఒకటి, తంగళ్లపల్లి మండలం చింతపల్లి వద్ద ఒకటి, మందపల్లి వద్ద ఒకటి ఉన్నాయన్నారు. అధికారులు నిబంధనల ప్రకారం నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతికుమార్, డీఆర్డీవో శేషాద్రి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార